T/AP/2024/0929/688/1180




# INB TIMES

తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ | సంపుటి : 03 | సంచిక : 275 | ఎడిటర్ : జి.రాజేష్ | సోమవారం 06 ఏప్రిల్ 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు...

### శంకుస్థాపన చేసిన సీజేఐ



హైదరాబాదు, **ఐఎన్‌బిటైమ్స్**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. “ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో

# ప్రజా ఉద్యమంగా నీటి భద్రత

- నీటి సంరక్షణకు వంద రోజుల ప్రత్యేక యాక్షన్ ప్లాన్
- వాటర్ బడ్జెట్- వాటర్ ఆడిట్ అనేది కీలకం
- కాల్వలు, చెర్వులు, చెక్ డ్యాంలు బాగు చేసుకోవాలి... నీటి నిల్వకు సిద్దం చేయాలి
- భూగర్భ జలాలు పెంచడంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి
- నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంపై సాగునీటి సంఘాలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్సు



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్
రాష్ట్రంలో నీటి భద్రత సాధిస్తే ఇతర రంగాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరవు రహితంగా చేయటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని.. వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షపు సీజన్ పూర్తి అయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆదివారం సీఎం టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయితీరాజ్, అటవీ, పశు సంవర్థక శాఖలు సంయుక్తంగా ఈ జల సంరక్షణ కార్యక్రమాల్ని ముందుకు తీసుకు కెళ్లాలని సూచించారు. నీటి సంరక్షణ–జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు ఈ కార్యక్రమ నిర్వహణ చేప్టటే కీలక బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చేయాలని... దీన్నో ప్రజా ఉద్యమంగా మలచాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలని... ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ఏప్రిల్ 21 నుంచి జూలై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని... జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం సూచించారు. నీటి

మిగతా 2లో

## జగన్‌పై మంత్రుల ఫైర్..

### తుగ్లక్‌తో పోలుస్తూ తీవ్ర విమర్శలు



అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్**
ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తొస్తోందని పార్థసారథి వ్యంగ్యాస్త్రాలు సంధించగా, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదని అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. “తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదు. కానీ, జగన్‌ను చూస్తే ఆయనే గుర్తొస్తున్నారు. మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణి వల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారు” అని మండిపడ్డారు.

- మిగతా 2లో పేజిలో

## పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? : హరీష్ రావు

- <u>పేదల ఇళ్లు కూలగొట్టే జీవో 99 హైడ్రా..</u>
- <u>7 వేల కోట్ల భూ కుంభకోణాన్ని ఎందుకు ఆపడం లేదు..?</u>
- <u>రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా..?</u>
- <u>ఇది ముమ్మాటికీ మంత్రి పొంగులేటి కంపెనీయే..</u>







## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

### అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్, **ఐఎన్‌బిటైమ్స్**
భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు.స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### తీవ్ర ఉద్రిక్తతల నడుమ హర్మూజ్

## దాటిన మరో భారత నౌక ‘గ్రీన్ ఆశా’




న్యూఢిల్లీ, **ఐఎన్‌బిటైమ్స్**పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా భారత నౌకల రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. తాజాగా ‘గ్రీన్ ఆశా’ అనే భారత జెండాతో కూడిన ఎల్పీజీ నౌక ఈ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ ప్రాంతంలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి ఈ కీలక సముద్ర మార్గాన్ని దాటిన తొమ్మిదో భారత ట్యాంకర్ ఇదే కావడం గమనార్హం.ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రపంచ ఇంధన

మిగతా 2లో

## జగన్ పేరు కూడా అలాంటిదే



మంగళగిరి, **ఐఎన్‌బిటైమ్స్**
గ్రామాల్లో శుభకార్యాల సమయంలో అమంగళకరమైన పేర్లు పలకకూడదని ఒక సంప్రదాయం ఉంటుంది. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ‘జగన్’ అనే పేరు కూడా అలాంటిదే” అంటూ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని, ఆయనొక అభివృద్ధి నిరోధక శక్తి అని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిగతా 2లో

# ప్రజా ఉద్యమంగా నీటి భద్రత

(మొదటి పేజీ (తరువాయి)

పొదుపును కీలకాంశంగా తీసుకుని.. ప్రతీ నీటి బొట్టనూ ఒడిసిపట్టేలా చూడాలని అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. సామూహిక బాధ్యత అని సీఎం వివరించారు. ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, ప్రతి ఎకరాకు నీరందించడం, ప్రతీ రైతుకు భరోసా ఇవ్వటం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో సాగునీటి సంఘాలు, గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో కార్యక్రమం అమలు కావాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలని... జిల్లా, క్షేత్రస్థాయిలో కలెక్టర్ సహా సర్పంచ్ అధ్యక్షతన పనులు చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు దీనికి డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5697 గ్రామాల్లో భూగర్భజలాల ఎద్దడి ఉన్నట్టు గుర్తించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అన్ని చెరువులూ నింపి భూగర్భ జల మట్టాన్ని కనీసం 1.5 మీటర్ల మేర పెంచటం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. నీటిని నిల్వ చేయాలి.. పొదుపు చేయాలి.. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి.. ప్రతి చుక్కను సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు.

ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా..

ఉపగ్రహ చిత్రాల ఆధారంగా శాస్త్రీయంగా చెరువుల మ్యాపింగ్ చేయటంతో పాటు హైడ్రాలజీ మ్యాప్ ను కూడా విశ్లేషించి అనుసంధాన ప్రక్రియను చేపట్టాలన్నారు. సాగు నీటి సంఘాలు వాటర్ బడ్జెట్ ను తయారు చేయటంతో పాటు వాటర్ ఆడిట్ కూడా చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలి.. పూడిక తీత పనులు చేపట్టాలని సీఎం చెప్పారు. గుర్రపు డెక్క తొలగించాలి... చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని సూచించారు. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు... ముంపును అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అవసరమైన మేరకు చెక్ డ్యాంలను రిపేర్లు చేయాలి.. కొత్త స్ట్రక్చర్లు నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. భూగర్భజలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘాలకు ముఖ్యమంత్రి సూచించారు. అన్నమయ్య జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా వాగులు, వంకలు, ఇతర నీటి వనరుల్ని అనుసంధానించాలన్నారు. ఎక్కడికక్కడ జల సంరక్షణా చర్యలు చేపట్టి.. ప్రతీ నీటి చుక్కనూ ఒడిసి పట్టాలని సూచించారు. నీటి భద్రతపై 100 రోజుల కార్యాచరణను అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు ఈ సంరక్షణా చర్యల్ని పక్కన పడేశారని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సాగునీటి సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ వందరోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో రైతులను, ప్రజల్ని భాగస్వాములను చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

## పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? : హరీష్ రావు

పత్రికల్లో వార్తలు వచ్చినా, పేద రైతులు వెళ్లి దరఖాస్తులు ఇచ్చినా హైడ్రా కళ్లు మూసుకుందంటే.. పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు.

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ..శని, ఆదివారాలు వస్తే పేదల ఇళ్లు కూలగొట్టే జీవో 99 హైడ్రా.. 7 వేల కోట్ల భూ కుంభకోణాన్ని ఎందుకు ఆపడం లేదు..? అని ప్రశ్నించారు.నేను చెరువులను కాపాడుతున్నానని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా..? ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చుమ్మ కుంట6 ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నీ ఈ కంపెనీలు ధ్వంసం చేశాయి. లచ్చుమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మర్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా రంగనాథ్ కు ఎందుకు వినిపించడం లేదన్నారు. రేపు ఉదయం కల్లా హైడ్రా రంగనాథ్ అక్కడకు వెళ్లి చర్యలు తీసుకోకపోతే.. ఎమ్మెల్యేలతో కలిసి మా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అక్కడికి వెళ్తాం. అంతేకాకుండా అక్కడ ఉన్న 80 నుంచి 100 ఎకరాల గుట్టలను 12 ఎకరాలు లింగమయ్య గుట్ట మినహా మిగతాదంతా మింగేశారు.తెలంగాణ పర్యాటకం

ఇది ముమ్మాటికీ మంత్రి పొంగులేటి కంపెనీయే..

హైదరాబాద్ నడిబొడ్డున ఇంత మైనింగ్ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు..? ప్రతిపక్షాల మీద సిట్ లు వేసే రేవంత్ రెడ్డి దీనిపై ఎందుకు మాట్లాడరు..? ఈ కంపెనీల కబ్జాల వెనుక సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. వాళ్లు చుట్టూ ఫెన్సింగ్ వేసి బోర్డులు పెడుతున్నారు. ముందు కోహినూర్ గ్రూప్ అని, తర్వాత శిల్పా ఇన్ఫ్రా, మెగా కంపెనీ అని మార్చి మార్చి బోర్డులు పెడుతున్నారు.
కంపెనీస్ యాక్ట్ వెబ్ సైట్ ప్రకారం.. శిల్పా ఇన్ఫ్రా, శిల్పా రాఘవ ిూూ లలో మంత్రి పొంగులేటి కొడుకు హర్షారెడ్డి, లోహిత్ రెడ్డి, స్వప్న రెడ్డి డైరెక్టర్లుగా ఉన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ కు కాంపౌండ్ వాల్ కోసం దరఖాస్తు చేసిన వీ/ం ిూూ ూనఋుతీవ =ముశ్రీశీతీం కు చెందిన క్రిస్టల్ మాన్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కూడా హర్షారెడ్డి డైరెక్టర్ గా ఉన్నారు. ఇది ముమ్మాటికీ మంత్రి పొంగులేటి కంపెనీయే అని స్పష్టమైంది. రెవెన్యూ మంత్రి కుటుంబ సభ్యులే ఈ కబ్జాల వెనుక ఉన్నప్పుడు ఆర్డీవో, హైడ్రా లాంటి చిన్న అధికారులు వారిని ఎలా అడ్డుకుంటారు.. ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హైడ్రాను పంపించి ఆ అక్రమ కాంపౌండ్ వాల్ ను కూలగొట్టాలి. ఆక్రమించిన వారిని అరెస్ట్ చేసి దొంగలు ఎవరో బయటపెట్టాలి. తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న రైతులను తిరిగి ఆ భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

## జగన్ పేరు కూడా అలాంటిదే

జగన్... రాష్ట్రానికి పట్టిన చీడ

రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా అమరావతికి మద్దతు తెలిపితే, ఒక్క వైసీపీ మాత్రమే పార్లమెంటులో వాకౌట్ చేసి రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టిందని గుర్తుచేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన రాజధాని విషయంలో జగన్ వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని విమర్శించారు. ఆయన పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు చీకటి రోజులను చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వికేంద్రీకరణ పేరుతో చారిత్రక తప్పిదం

2019-24 మధ్య జగన్ చెప్పిన 'అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం చేశారు. "అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి రాగానే మాట మార్చారు. సూట్‌కేసు రాజకీయాలు చేస్తూ రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారు. ప్రజలు ఈ నాటకాన్ని గమనించి, మూడు రాజధానుల ఆలోచనను ఛీత్కరించి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు.

## తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



తెలంగాణ అభివృద్ధి గాథను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతర్జాతీయ వేదికపై పంచుకున్నారు. అమెరికా న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో పాల్గొన్న కేటీఆర్.. తెలంగాణ రాష్ట్ర పురోగతిపై తన అనుభవాలను పంచుకున్నారు.పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కేవలం పదేళ్లలోనే దేశానికి మార్గదర్శకంగా నిలచే స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఆయన వివరించారు.ఈ కాన్ఫరెన్స్‌లో వ్యాపారం, ఆవిష్కరణలు, భవిష్యత్ విధానాలపై లోతైన చర్చ జరిగిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలు, నిపుణులతో జరిగిన సంభాషణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి నమూనా అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

## మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది: మోదీ

సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్

కేంద్రంలోని బీజేపీ ఇంతవరకూ 3 లక్షల మంది సోదరీమణులను కరోడ్‌పతి దీదీలను చేసిందని, దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చిందని చెప్పారు. ఇందువల్ల 2020 లోక్‌సభ ఎన్నికల నుంచి పశ్చిమబెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నామని చెప్పారు. మన తల్లులు, సోదరీమణులకు 40 ఏళ్లుగా చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు లేకుండా పోయిందని, ఇంకా జాప్యం జరగడం సరికాదని అన్నారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఇందువల్ల ఎలాంటి నష్టం జరగదని, అన్ని రాష్ట్రాలు, అందరి హక్కుల పరిరక్షణ జరుగుతుందని భరోసా ఇచ్చారు.

టీఎంసీ సిండికేట్‌కు భయపడొద్దు

పోలింగ్ రోజున టీఎంసీ గూండాలకు భయపడవద్దని, చట్టాన్ని నమ్మండని మోదీ కోరారు. మే 4న టీఎంసీ పాలన ముగియగానే ఆ పార్టీ గూండాలు, సిండికేట్లపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, రాబోయే ఎన్నికలు టీఎంసీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిస్తుందనే నమ్మకం తనకు ఉందని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు...



వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తీవ్ర ఉద్రిక్తతల నడుమ హర్మూజ్ దాటిన మరో భారత నౌక 'గ్రీన్ ఆశా'

సరఫరాలో అత్యంత కీలకమైన ఈ మార్గంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అయినప్పటికీ, ఇంధన అవసరాల దృష్ట్యా భారత్ ఈ మార్గంపైనే ఆధారపడుతోంది.గ్రీన్ ఆశా కంటే ముందు కూడా అనేక భారత నౌకలు ఈ ప్రాంతాన్ని విజయవంతంగా దాటాయి. బీడబ్ల్యూ టైర్, బీడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సుమారు 94,000 టన్నుల కార్గోను రవాణా చేశాయి. మార్చి నెలలో ఎంటీ శివాలిక్, ఎంటీ నందా దేవి అనే ట్యాంకర్లు 92,700 టన్నుల ఎల్పీజీని గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేర్చాయి.
వీటితో పాటు, ముడి చమురు, ఇతర ఇంధనాలను కూడా భారత నౌకలు రవాణా చేస్తున్నాయి. 'జగ్ లాడ్కి' అనే ఆయిల్ ట్యాంకర్ యూఏఈ నుంచి 80,000 టన్నుల ముడి చమురును ముంద్రా పోర్టుకు తీసుకురాగా, 'జగ్ ప్రకాశ్' నౌక ఒమన్ నుంచి ఆఫ్రికా మార్కెట్లకు గ్యాసోలిన్‌ను చేరవేసింది. దేశీయ ఇంధన భద్రత కోసం ఈ ప్రమాదకర మార్గంలో ప్రయాణం తప్పడం లేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

## జగన్‌పై మంత్రుల ఫైర్..

చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులుండవని హెచ్చరించారు,

అమరావతిపై జగన్‌కు ఎందుకంత కక్ష?:

మంత్రి అచ్చెన్నాయుడు

మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "తెలుగు జాతిపైనా, అమరావతిపైనా జగన్‌కు ఎందుకంత కక్ష? మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించి, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారు" అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన అన్నారు. జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## క్రీడా వసతుల కల్పనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..' ఈ టోర్నీకి బి.ఎన్.మల్లిక్ పేరు పెట్టడం ఎంతో సంతోషంగా ఉంది. దేశానికి పోలీస్ స్పైగా మల్లిక్ అందించిన సేవలు వెలకట్టలేనివి. ఒకప్పుడు ఫుట్‌బాల్ క్రీడకు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది, ఇక్కడ నుంచి ఎంతోమంది క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించారు. దేశంలో యువతకు సరైన క్రీడా వసతులు లేవు. ఒలింపిక్స్ పథకాల గెలుపులో మనకంటే చాలా చిన్న దేశాలు ముందున్నాయి.140 కోట్ల మంది జనాభా ఉన్న మనం.. ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ సాధించలేకపోవడం బాధాకరం. ఇటీవల క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనానికి దక్షిణ కొరియాలో పర్యటించాం. హైదరాబాద్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లో ప్రముఖులను స్పోర్ట్స్ వర్సిటీలో భాగస్వాములను చేశాం' అని అన్నారు.
ఇటీవల బాగా చదువుకునే యువతనే డ్రగ్స్ బారిన పడుతున్నారు. దేశ స్వాత్యంత్ర్య కోసం ఒక్కప్పుడు పంజాబ్ వీరులను అందించింది. కానీ, ఇప్పుడు డ్రగ్స్ భారిన పడి జీవితాలు నాశనం చేసుకున్నారు. మరో పంజాబ్ గా తెలంగాణని కానివ్వం. డ్రగ్స్, సైబర్ నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులది. యువత సరైన దిశలో వెళ్లకపోతే భవిష్యత్తులో తీరని నష్టం జరుగుతుంది. యువతకు మార్గ నిర్దేశం చేయాలని హైదరాబాద్‌కు ప్రముఖ ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సీని తీసుకువచ్చాను. బాక్సింగ్ ఛాంపియన్ నిక్కత్ జరిన్‌కు గ్రూప్ 1 ఉద్యోగంతో పాటు 2 కోట్ల నగదు పురస్కారం అందించాం. క్రికెటర్ సిరాజ్ కు గ్రూప్ 1 ఉద్యోగం డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. పారా ఒలింపిక్స్‌లో రాణించిన దీప్తి జురాంజి కి గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించే తెలంగాణ యువతకు ఉద్యోగాలు తప్పకుండా ఉద్యోగాలు వస్తాయి' అని అన్నారు.

# చందాపురంలో డా. బాబు జగ్జీవన్ రామ్. జయంతి వేడుకలు

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఏప్రిల్ 05:
మాజీ ఉప ప్రధాని అణగారిన వర్గాల గొంతుక దళిత బాంధవుడు.. డా.బాబు జగజ్జీవన్ రామ్. 119 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందినందిగామ నియోజకవర్గ చందాపురం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాన్యశ్రీ ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు చందాపురం గ్రామంలో దారెల్లి చిన్న కోటేశ్వరావు మాదిగ అధ్యక్షా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది..
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా ఎన్టీఆర్ జిల్లా కోకన్వీనర్ కనగపూడి వెంకటరత్న మాదిగ
ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు
నంద్రు మరియదాసు మాదిగ
కంభంపాటి సూరి మాదిగ
కంచికచర్ల మండలం కన్వీనర్
గద్దల కొండ మాదిగ కంచికచర్ల మండలం కో కన్వీనర్



దున్న పిచ్చియా మాదిగ
పాల్గొనడం జరిగింది పెద్దలు మేస్త్రి వెంకటరత్నం మాదిగ కనకపుడి అనంతరాములు మాదిగ ఏసుపోగు జయరాజ్ మాదిగ దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ యద్దనపూడి గోపి మాదిగ సవల వెంకటేష్ మాదిగ కట్టెకుల తిరుపతిరావు మాదిగ కొండ్రు బెంజి మాదిగ ఐలపోగు ప్రభు మాదిగ శ్రీను మాదిగ చింటూ మాదిగకనకపుడి బాబు మాదిగ దారెల్లి శీను మాదిగ గుండెపోగు రాముడు మాదిగ బంక అనంత రాములు మాదిగ మార్కపుడి హుస్సేన్ మాదిగ ఐలపోగు మార్కు మాదిగ దారెల్లి స్వామి మాదిగ మాదిగలు ఎద్దులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు క్రమశిక్షణను, ఐక్యతను,పోటీతత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**
**నేటి తరం యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలి**




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5
శ్రీ గౌరీ గవర సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గవరస్ ప్రీమియర్ లీగ్ (ౠా) క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు వేడుకలు లొయోల కాలేజ్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విచ్చేసి విజేత జట్లకు చేతులమీదుగా ట్రోఫీలు మరియు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి కూడా పెరుగుతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వాన్ని అలవర్చుతూ యువతను ఆరోగ్యకరమైన, సానుకూల మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ,రాష్ట్ర బడ్జెట్ లో క్రీడలన

## ఇరాన్‌పై రెచ్చిపోయిన ట్రంప్! సోషల్ మీడియాలో షాకింగ్ పోస్టు



'మంగళవారం పవర్ ప్లాంట్స్‌పై దాడులు, బ్రిడ్జ్‌పై దాడులు అన్నీ కలగలిపి ఉంటాయి. ఇలాంటిది మునుపెన్నడూ చూసి ఉండరు. హోర్ముజ్‌ను తెరవకపోతే మీకు నరకం కనిపిస్తుంది.. చూస్తూ ఉండండి' అంటూ బూతులతో ట్రంప్ విరుచుకుపడ్డారు. అమెరికా డెడ్‌లైన్‌ను ఇరాన్ ఖాతరు చేయని నేపథ్యంలో ట్రంప్ నోటికొచ్చినట్టు తిడుతూ సోషల్ మీడియాలో
ఈ పోస్టు పెట్టారు. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు పైలట్‌లను అమెరికా సైన్యం తాజాగా కాపాడింది. ఈ నేపథ్యంలో ట్రంప్ మునుపటి డెడ్‌లైన్‌ను మరోసారి గుర్తు చేశారు.

## బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని సమత దివాస్ ను ఘనంగా నిర్వహించిన జేఎన్టీయూహెచ్ లోని ఎస్సీ/ఎస్టీ విభాగం




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5
జేఎన్టీయూహెచ్ లోని ఎస్సీ/ఎస్టీ విభాగం, ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని 'సమతా దివస్'ను ఘనంగా నిర్వహించింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, జేఎన్టీయూహెచ్ ఉపకులపతి డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, దేశానికి మరియు సామాజిక సమానత్వ సాధనకు బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ తన ధైర్యం దృఢ సంకల్పంతో సామాజిక, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడంలో జగ్జీవన్ రామ్ కి ఉన్న నిబద్ధత గురించి, అలాగే 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపన గురించి ఆయన ప్రసంగించారు.
ఈ జయంతి వేడుకలకు రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్లు, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు హాజరయ్యారు. ఎస్సీ/ఎస్టీ విభాగం సమన్వయకర్త డాక్టర్ బి. క్రాంతి కిరణ్ ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా పర్యవేక్షించారు.

## మజ్జిగ పంపిని కార్యక్రమం లో పాల్గొన్న : ప్రేమ కుమార్.

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ గాయత్రీ నగర్ డివిజన్ వివేకానంద కాలనీ లో జనసేన నాయకులు పవన్ నాయుడు, ప్రభాకర్ సౌజన్యం తో నిర్వహించిన మజ్జిగ పంపినీ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం నిర్వాకులు ప్రేమ కుమార్ ని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు జల్లా రవి, తుంగల రామారావు , సూర్యనారాయణ, అడ్డాల వీరబాబు, ప్రసాద్, రామ్, గౌతమ్ మరియు వీర మహిళలు లక్ష్మి, వరమ్మ కాలనీ వాసులు తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి.

**దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. యేసు రత్నం.**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ -82 డ్రా. బిఆర్ అంబేద్కర్ భవన్ స్థలంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి అధ్యక్ష, కార్యదర్శి బక్క మల్లేష్, మేకల నాగేష్, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.యేసు రత్నం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కార్త, రాజకీయావేత జగ్జీవన్ రామ్అని కొనియాడారు. కనుక అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుజన సమితి (టీబీస్) రాష్ట్ర అధ్యక్షులు కొదమగుండ్ల అమృత్తయ్య, కెవిపీస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి బాలపేరు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఆశి యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, బైడ్ల. నాగేష్, బి. యాదగిరి, జీ. శివాజీ గణేష్, బి. దుర్గయ్య, ఆశి. జగన్, బి. దుర్గయ్య, బి. స్వర్ణ, టి. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు పునరుత్థానం విశ్వాసులకు నూతన జీవం





ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఏప్రిల్ 05:
ఈస్టర్ అనేది యేసుక్రీస్తు మరణాన్ని జయించి, మూడవ రోజున సజీవుడిగా లేచిన పునరుత్థాన దినం . ఇది పాపం, మరణంపై విజయాన్ని, నిత్యజీవం యొక్క నిరీక్షణను, దేవుని ప్రేమనుతెలియజేస్తుంది. క్రీస్తు పునరుత్థానం విశ్వాసులకు నూతన జీవం, సమాధానం మరియు ఆశను ప్రసాదిస్తుంది అని , అలాగే ఆయన సజీవుడనే సత్యాన్ని చాటిచెబుతుందిఅని సి యస్ ఐ పాస్టర్ రెవ స్టాలెన్ అన్నారు . యేసు పునరుత్థానం ద్వారా మరణం అంతం కాదని, ఆ తర్వాత నిత్యజీవం ఉందని నిరూపితమైంది.సిలువ త్యాగం ద్వారా మానవాళి పాపాల నుండి విముక్తి, క్రీస్తు పునరుత్థానం ద్వారా సిలువ మరణంపై జయం లభించింది .ప్రభువు సజీవుడు ఆయన మరణాన్ని జయించాడు కాబట్టి, మన జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా, క్రీస్తు మనకు తోడుగా ఉండి, విజయాన్ని అనుగ్రహిస్తాడు అన్నారు .

## బీజేపీ జీరో సీట్ పార్టీ.. యూడీఎఫ్‌దే గెలుపు: శశిథరూర్

కోజికోడ్: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ (ాష్ట్ఘుంష్ట్రఱ ఽష్ట్ఘుతీశీశీతీ) అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలని ప్రజలను కోరారు. కోజికోడ్‌లో మీడియాతో ఆదివారంనాడు మాట్లాడుతూ, ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే ప్రధాన పోరు అని, అంతిమంగా యూడీఎఫ్ గెలుస్తుందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ పాత్రపై అడిగినప్పుడు కేరళలో జీరో సీట్ పార్టీ బీజేపీ అని సమాధానమిచ్చారు.'గల్ఫ్‌లో ఏదైనా జరిగితే సహజంగానే అది అందరిపై పడుతుంది. ఓటు వేసేందుకు వచ్చే చాలా మంది ఇక్కడకు రాలేకపోతారు. ఎన్‌ఆర్‌ఐ సంస్థలను ఈమధ్యనే కలిసాను. దాదాపు ఆ సంస్థలన్నీ యూడీఎఫ్‌కు సపోర్ట్ ఇస్తున్నాయి. విదేశాల నుంచి ఎన్‌ఆర్‌ఐలు రాలేకపోవడం ఒక అంశమే అయినప్పటికీ నిర్ణయాత్మకం కాదన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఈసారి మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాం' అని శశిథరూర్ చెప్పారు

# బర్త్‌డే స్పెషల్.. 'మైసా' నుంచి రష్మిక వైల్డ్ లుక్ పోస్టర్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న పుట్టినరోజు (ఏప్రిల్ 5) సందర్భంగా ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'మైసా' నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి రష్మికకు సంబంధించిన ఒక ఇంటెన్స్ అండ్ వైల్డ్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'ఆమె తన మనోహరమైన రూపంతో మనసులను దోచుకుంది... తన హుందాతనంతో అందరినీ గెలుచుకుంది... ఇప్పుడు ఆమె కేవలం రౌద్రంతో మన ముందుకు రాబోతోంది. ఎప్పటికీ అద్భుతంగా ఉండే రష్మికకు 'మైసా' టీమ్ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు. థియేటర్లలో ఆమె రౌద్ర ప్రదర్శనను చూడటానికి సిద్ధంగా ఉండండంటూ' చిత్రబృందం రాసుకోచ్చింది. ఈ పోస్టర్‌లో రష్మిక మునుపెన్నడూ లేని విధంగా చాలా 'రా అండ్ రస్టిక్' లుక్‌లో కనిపిస్తోంది. ముఖంపై రక్తపు చారలు, గాయాలతో ఉన్నప్పటికీ.. ఆమె కళ్ళలో కనిపిస్తున్న పట్టుదల మరియు తీవ్రత ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రష్మిక ఒక పవర్‌ఫుల్ గోండు తెగకు చెందిన మహిళగా నటిస్తున్నట్లు సమాచారం. ఇది ఒక ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ భారీ పాన్-ఇండియా చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2026 లోనే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## టొవినో థామస్ 'పళ్లిచట్టంబి' తెలుగు ట్రైలర్ విడుదల




మలయాళ స్టార్ హీరో టొవినో థామస్‌ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'పళ్లిచట్టంబి' వరల్డ్ వైడ్ ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా సినిమా నుంచి తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఇక ట్రైలర్ చూస్తుంటే.. చారిత్రక నేపథ్యంలో సాగే సినిమా అని తెలుస్తుంది. ఇందులో టొవినో థామస్ ఒక మాస్ మరియు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. 19వ శతాబ్దపు కేరళ సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారని అర్థమవుతోంది. 'క్వీన్', 'జన గణ మన' వంటి సెన్సేషనల్ హిట్స్ అందించిన డిజో జోస్ ఆంటోనీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా. కయాడ్‌లోహార్ కథానాయికగా నటిస్తుంది. 'పళ్లిచట్టంబి' అంటే ఆ కాలంలో ఒక ప్రాంతానికి రక్షకుడిగా ఉన్న వ్యక్తి అని అర్థం. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# కింగ్ ఖాన్ హాలీవుడ్ ఎంట్రీ?..

## 'ది వైట్ లోటస్' వెబ్ సిరీస్‌లో షారూఖ్.!

ప్రముఖ హాలీవుడ్ వెబ్ సిరీస్ 'ది వైట్ లోటస్' మూడో సీజన్ గురించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ ఈ క్రేజీ సిరీస్‌లో నటించబోతున్నారంటూ నెట్టింట పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. హెచ్‌బీఓ (ఎచ్‌డీూ) ఛానెల్‌లో అత్యంత పాపులర్ అయిన డార్క్ కామెడీ డ్రామా సిరీస్ 'ది వైట్ లోటస్'. దీని మూడో సీజన్ చిత్రీకరణ థాయ్‌లాండ్‌లో జరుగుతోంది. అయితే, ఈ సిరీస్ నుంచి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోనే తప్పుకుందనే వార్తలు వచ్చిన కొద్ది రోజులకే.. ఆ స్థానంలోకి షారూఖ్ ఖాన్ రాబోతున్నారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. షారూఖ్ ఖాన్ ప్రస్తుతం తన సొంత భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడని. హాలీవుడ్ షోలలో నటించే ఆలోచన ఆయనకు ప్రస్తుతానికి లేదని వెల్లడించినట్లు తెలుస్తుంది. మరోవైపు 'ది వైట్ లోటస్' టీమ్ గానీ, షారూఖ్ మేనేజ్‌మెంట్ గానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



# రేణు దేశాయ్ వార్నింగ్

**సోషల్ మీడియాలో బూతులు పెడితే అరెస్ట్ ఖాయం!**



సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న ట్రోలింగ్, అసభ్యకర వ్యాఖ్యలపై నటి రేణు దేశాయ్ తీవ్రంగా స్పందించారు. అకారణంగా బూతులు తిట్టే నెటిజన్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేస్తూ, చట్టపరమైన చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో పలువురిని అరెస్ట్ చేయించిన ఆమె, తాజాగా మరోసారి వీడియో ద్వారా స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చారు. గతంలోనే సోషల్ మీడియా వేదికగా హెచ్చరించిన రేణూ దేశాయ్, చెప్పినట్లుగానే చర్యలకు దిగారు. తనపై దూషణలు చేసిన పలువురు నెటిజన్లపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఇప్పటికే ఆరుగురికి పైగా వ్యక్తులను అరెస్ట్ చేశారు. "ఇక ఇది మొదట మాత్రమే.. ఇక్కడితో ఆగదు" అంటూ ఆమె స్పష్టం చేశారు.

పోలీసుల విచారణలో బయటపడిన విషయాలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. కొందరు కేవలం సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే ఉద్దేశంతోనే సెలబ్రిటీలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారని సమాచారం. దీనిపై స్పందించిన రేణు దేశాయ్, తాత్కాలిక ఫేమ్ కోసం జీవితాంతం మచ్చ తెచ్చుకోవద్దు అంటూ హెచ్చరించారు. అసభ్యకరంగా ప్రవర్తించే వారి వివరాలను బయటపెట్టకపోయినా, వారి ఉద్యోగ స్థలాలకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తామని రేణు దేశాయ్ హెచ్చరించారు. "ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అంటే బూతులు తిట్టడం కాదు. ఇలాంటి చర్యలు మీ కెరీర్‌ను నాశనం చేస్తాయి" అని స్పష్టం చేశారు. ఈ కేసులో వేగంగా స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులను రేణు దేశాయ్ అభినందించారు. "సిస్టమ్ మీద మళ్లీ నమ్మకం పెరిగింది" అని తెలిపారు.

ఇకపై ఎవరైనా ఇలాంటి దూషణలకు పాల్పడితే తప్పకుండా సోషల్ మీడియాలో కామెంట్స్ చేసే ముందు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాలని రేణు దేశాయ్ కోరారు. నచ్చని విషయాన్ని కూడా మర్యాదపూర్వకంగా చెప్పవచ్చని, కానీ అసభ్యకర వ్యాఖ్యలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె తేల్చి చెప్పారు.

# పూజా హెగ్డే.. మరో స్పెషల్ సాంగ్! ఈ సారి.. అంతకుమించి

ఒకప్పుడు కేవలం హీరోయిన్లుగా మాత్రమే మెరిసిన తారలు, ఇప్పుడు స్పెషల్ సాంగ్స్‌తో వెండితెరపై మంటలు పుట్టిస్తున్నారు. నిజానికి ఇండస్ట్రీలో కథానాయికలకు ఉన్న క్రేజ్ కన్నా, ఐటెం భామలకే డిమాండ్ అధికంగా ఉంటోంది. ఈ క్రమంలోనే స్టార్ హీరోయిన్లు

పూజా హెగ్డే అంటే కేవలం నటన మాత్రమే కాదు, అద్భుతమైన డ్యాన్స్ కూడా అని ఇండస్ట్రీ వర్గాలు చెబుతుంటాయి. రంగస్థలం సినిమాలో జిగేల్ రాణిగా ఆమె చేసిన సందడి ఫుల్ పాపులర్ అయింది. ఆ పాటతో బాక్సాఫీస్ వద్ద పూజ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. ఆ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఛీ3 చిత్రంలోనూ మెరిసి కుర్రకారును ఉర్రూతలూగించింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళంలోనూ ఆమె తన సత్తా చాటుతోంది. గతేడాది లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ చిత్రంలోని మోనిక సాంగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ పాట విడుదలైన క్షణం నుండే సోషల్ మీడియాను షేక్ చేసింది. దక్షిణ భారతదేశం మొత్తాన్ని ఈ పాట ఒక రేంజ్‌లో ఊపేసింది.



# కాలినడకన అన్ని మెట్లూ ఎక్కాల్సిందే..

## తిరుమల దర్శనంపై జాన్వీకపూర్

। తెలుగులో కూడా సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్నభామల్లో టాప్‌లో ఉంటుంది జాన్వీకపూర్. భక్తి భావం ఎక్కువున్న బాలీవుడ్ ముద్దుగుమ్మల జాబితాలో కూడా ముందు వరుసలో ఉంటుంది. దివంగత అందాల తార శ్రీదేవి అడుగుజాడల్లో నడుస్తూ అభిమానులు, ఫాలోవర్లకు తల్లికి తగ్గ తనయగా ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తూ ఉంటుంది. సాధారణంగా సెలబ్రిటీలు ప్రఖ్యాత ఆలయాలను సందర్శించాలంటే వీఐపీ దర్శనం సౌకర్యం రెడీగా ఉంటుందని తెలిసిందే. ప్రత్యేకించి ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం ఎంతోమంది సెలబ్రిటీలు వీఐపీ దర్శనం ద్వారా వెళ్తుంటారు. కానీ జాన్వీకపూర్ మాత్రం తనకు సులువుగా దేవుడిని దర్శించుకునే అవకాశమున్నప్పటికీ ఆ మార్గాన్ని వద్దనుకోవడం విశేషం. జాన్వీకపూర్ ఎప్పుడూ చూసినా మెట్ల మార్గం గుండా వెళ్లి దేవుడిని దర్శించుకోవడం చూస్తూనే ఉంటాం. ఎప్పుడు తిరుపతికి వెళ్లినా సాధారణ ప్రజల్లాగే కాలినడకన వెళ్లి తిరుమలేశుడిగా దర్శించుకుంటే గానీ ఈ భామకు సంతృప్తి కలగదట. ఇదే విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 'తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం ఒక్కసారి లభించినా చాలని భక్తులు గంటల తరబడి ఎలా వేచి ఉంటారో నాకు బాగా తెలుసు. నాకు అలాంటి సమయం దొరకడం పట్ల ఎంతో అదృష్టవంతురాలిగా భావిస్తా. ఏదేమైనా సరే నేను ప్రతిసారీ ఆ 3500 మెట్లనూ ఎక్కితే తప్ప, నా దర్శనం పరిపూర్ణమైనట్లు నాకు అనిపించదు. నేను కేవలం నేరుగా వెళ్లి దర్శనం చేసుకుని రాలేను. ఆ మెట్లన్నీ ఎక్కినప్పుడే నా దర్శన యాత్ర సంపూర్ణమైనట్లుగా భావిస్తానంటూ చెప్పుకొచ్చింది' జాన్వీకపూర్. ఈ బ్యూటీ తను ఓ సెలబ్రిటీని అని ఏమాత్రం గర్వం లేకుండా ఇలా ప్రతీసారి కాలినడకన ఒక్కో మెట్టు ఎక్కి ప్రజల నుంచి అభిమానులను ప్రశంసలు అందుకుంటోంది. దేవుడి ముందు అందరూ సమానమే అని చెప్పకనే చెబుతూ ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

